జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 15-6-2025 పేజీలు : 6

కరీంనగర్ జూన్ 14: కస్తూర్బా విద్యాలయాల్లో(కేజీబీవీ) చదివే బాలికలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు కస్తూర్బా విద్యాలయాలను దేశవ్యాప్తంగా కేంద్రం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వీటి నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. అయితే ఇటీవల కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో చదివే బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో బాలికలు పౌష్టికాహారలోపంతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తేలింది. దీంతో ప్రభుత్వం బాలికలకు చదువుతో పాటు పోషకాహారం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు గురుకుల విద్యాలయాల్లో మాదిరిగానే కేజీబీవీల్లో కూడా మెస్ చార్జీలను పెంచి విద్యార్థుల ఆహార మెనూలో మార్పులు చేసింది.గతంలో కస్తూర్బా బాలిక విద్యాలయాల్లో చదివే ఒక్కో విద్యార్థికి మెస్ చార్జీల కింద 1,225 రూపాయలు అందించగా, ఇప్పుడు దీన్ని 1,740రూపాయలకు పెంచారు. అంటే గతంలో కంటే 515 రూపాయలు మెస్ చార్జీలు పెంచారు. పాఠశాలలు ప్రారంభమైన గురువారం నుంచే కొత్త మెనూ అమల్లోకి తీసుకువచ్చింది.




# 'కస్తూర్బా'లో కొత్త రుచులు

### పునర్విభజనలో నిబంధనలు
## అతిక్రమిస్తే చర్యలు

**- నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్**

కరీంనగర్ టౌన్, జూన్ 14:
డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన శనివారం పర్యటించారు. డివిజన్ల పునర్విభజనపై వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో ఆయన విచారణ జరిపారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పురపాలక శాఖ నిబంధనల ప్రకారం ఫీల్డ్ లెవల్‌లో పరిశీలించి పారదర్శకంగా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఫిర్యాదులను పరిశీలించాలని ఆదేశించారు.

### నీట్ 2025 ఫలితాలలో
## అల్ఫోర్స్ అఖండ విజయం

- తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ సీట్లు సాధించడం విజయాలకు నిదర్శనం
- ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం
- డా వి నరేందర్ రెడ్డి చైర్మెన్ అల్ఫోర్స్ విద్యాసంస్థలు

3 లో..

కరీంనగర్ బ్యూరో, జూన్ 14, (ప్రజాజ్యోతి): శనివారం ప్రకటించన నీట్-2025 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారని అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాపల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ, మా విద్యార్థులు వి.శశాంక్ రెడ్డి 599 మార్కులు సాధించారు.



# విద్యుదాఘాతంతో జూనియర్ లైన్మెన్ మృతి



**మల్లాపూర్ జూన్ 14, ప్రజాజ్యోతి:**
విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగలి జూనియర్ లైన్‌మెన్ దుంపెట రాజేశం (40) శనివారం మృతి చెందాడు. ఈ ఘటన మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో చోటుచేసుకుంది. రోజు వారీగా విధులు నిర్వర్తిస్తున్న రాజేశం వాల్గొండ గ్రామంలో కంట్రోల్ స్విచ్ ఆఫ్ చేసి కోట రమేష్ వ్యవసాయ భూమిలో ఉన్న స్తంభం పైన గల 11 కెవి వైర్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్ కి గురయ్యాడు.కంట్రోల్ స్విచ్ ఆఫ్ చేసి వచ్చి స్తంభంపై కరెంటు వైర్ ను మారమ్మతులు చేస్తున్న క్రమంలో విద్యుత్తు సరఫరా జరిగి విద్యుత్ షాక్ తగిలి తన భర్త కింద పడి మృతి చెందాడని భార్య దుంపేట అనిత అనుమానాస్పదంగా తన భర్త మృతి చెందాడని ఫిర్యాదు చేయడంతో మల్లాపూర్ ఎస్ఐ కె. రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# ఘనంగా సంకష్టహార చతుర్థి పూజలు



**జగిత్యాల టౌన్, జూన్14, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణంలోని శ్రీ లక్ష్మి గణేష్ మందిరం ,దరూర్ శ్రీ శక్తి గణపతి ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు.జగిత్యాల శ్రీ లక్ష్మీ గణేష్ దేవాలయంలో శనివారం రోజు సంకష్టహర చతుర్థి సందర్భముగా ఉదయము సంకల్పములు తదుపరి లక్ష్మీ గణపతి హెూమము జరిగినది రాత్రి చంద్రోదయం తదుపరి భక్తులందరికీ స్వామి వారి ప్రసాదముగా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలన్నీ శ్రీలక్ష్మీ గణేష్ మందిరము ప్రధాన అర్చకులు శ్రీ జనమంచి శంకరయ్య శర్మ బ్రహ్మశ్రీ తిగుల్ల విశ్వ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించారు.సంకష్టహర చతుర్థి పూజ విధానాన్ని ఆలయ అర్చకులు జనమంచి శంకరయ్య శర్మ వివరిస్తూ అంగారక చవితి రోజున గణపతిని పూజించడం వలన జాతకంలో కుజదోషాలు పరిహారమవుతాయి, జీవితంలో సంకటాలు తొలగిపోతాయి.సంకష్టహర చతుర్థి, దీన్నే సంకట చతుర్థి,సంకట చవితి అని కూడా అంటారు.సంకష్టహర చతుర్థి మంగళవారం వస్తే దాన్ని అంగారక చతుర్థి అంటారు నిజానికి ఇది సంకటహర చవితి. గణపతికి సంబంధించిన ఈ చతుర్థిని ఆలంబనగా చేసుకొని చేసే వ్రతాన్ని సంకటవ్రతం అంటారు. ప్రతిమాసం కృష్ణపక్షంలో అంటే పౌర్ణమి తరువాత 3,4 రోజుల్లో చవితి వస్తుంది. ప్రదోషకాలంలో (సూర్యాస్తమయ సమయంలో)చవితి ఎప్పుడు వుంటుందో ఆ రోజున సంకష్టహర చవితిగా లెక్కలోకి తీసుకోవాలి. రెండు రోజులు ప్రదోష సమయంలో చవితి ఉండటం సాధారణంగా జరగదు. ఒక వేళ ఎప్పుడైనా అలా జరిగితే రెండవ రోజున సంకటహర చవితిగా తెలుసుకోవాలి.సాధారణంగాఎక్కువక్యాలెండర్లలోనూ,పంచాంగాలలోనూ సంకష్టహరచతుర్థి తెలియజేయబడి ఉంటుంది.ఈ వ్రతం ఆచరిస్తే జరగని పని లేదు. ఈ వ్రతాన్ని 3,5,11 లేద 21 నెలలు ఆచరిస్తారు. ఈ సంకట వ్రతాన్ని సంకట చవితి రోజున ప్రారంభించాలి. ప్రారంభించే రోజున స్నానానతరం గణపతిని పూజించి,తరువాత ఎరుపు లేద తెలుపు జాకెట్ పీస్ గాని, సుమారు అరమీటరు చదరం గల ఎరుపు లేద తెలుపు రంగుగల కాటన్ గుడ్డను గాని తీసుకొని గణపతి ముందుంచి దానికి పసుపు పెట్టి చిటికెడు కుంకుమ వేసి స్వామిని తలుచుకొని మనసులో వున్న కోరికను మనసార స్వామికి తెలిపి మూడు దోసిళ్ళు(గుప్పిళ్ళు) బియ్యాన్ని అందులో పొయ్యాలి. ఆ తరువాత 2 ఎండు ఖర్జురాలు, 2 వక్కలు, దక్షిణ ఉంచి తమలపాకులను అందులో వుంచాలి. మనసులొని కోరికను మరోసారి తలచుకొని మూటకట్టాలి. దానిని స్వామి ముందు ఉంచి ధూపం(అగరుబత్తి) వెలిగించి టెంకాయ లేద పళ్ళు నివేదన చేయాలి.ఏదైనా గణపతి ఆలయానికి వెళ్ళి ఆలయం చుట్టు 3,11 లేదా 21 సార్లు ప్రదక్షిణ చేయాలి.వీలైనంత వరకు గణపతికి ఇష్టమైన గరిక వంటి వాటిని సమర్పించాలి. ఆలయానికి వెళ్ళటం సాధ్యం కానప్పుడు ఇంట్లోనే ఒకచొట గణపతిని వుంచి ప్రదక్షిణ చేయవచ్చు.పూజలో ఉన్న గణపతిని తీయకూడదు.శారీరికంగానూ,మానసికంగానూ స్వామికి ఎంత సేవ చేశామన్నది ముఖ్యం.అంతేకానీ ఎన్ని టెంకాయలు సమర్పించాం,ఎన్ని పళ్ళు నివేదించాం అన్నది ముఖ్యం కాదు.సూర్యాస్తమయం అయిన తరువాత స్నానం చేసి దీపం వెలిగించి స్వామికి లఘువుగా పూజ చేయాలి. "సూర్యాస్తమయం వరకు ఉడికించిన పదార్థంగాని,ఉప్పు తగిలిన (కలిసిన) / వేయబడిన పదార్థాలు తినకూడదు". పాలు, పళ్ళూ, పచ్చి కూరగాయలు తినవచ్చు. అనుకున్న సమయం (3,5,11 లేదా 21 'చవితి 'లు) పూర్తి అయ్యేవరకు ఇలాగే ప్రతి సంకటహర చవితికి చేయాలి. చంద్రదర్శనం లేద నక్షత్ర దర్శనం చేసుకొని చంద్రునకు ధూప,దీప,నైవేద్యాలను సమర్పించి మాములుగా భోజనం చేయవచ్చు. నియమం పూర్తి అయ్యాక ముడుపు కట్టిన బియ్యంతో పొంగలి చేసి స్వామికి నివేదించి సాయంత్రం భుజించాలి.ఈ వ్రతం వల్ల ఏది కొరినా సిద్ధిస్తుందని ప్రతీతి. ఈ మొత్తం ఆచరించడం కష్టమని భావించేవారు, ఉపవాసం చేసి, సంకటనాశన గణేశ స్తోత్రం చదివి, దగ్గరలో ఉన్న గణపతి ఆలయాన్ని సందర్శించినా సరిపోతుంది. ఉపవాసం కూడా చేయలేనివారు, కనీసం 4 సార్లు శ్రీ సంకటనాశనగణేశ స్తోత్రం పఠించడం ఉత్తమం. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణేశా మందిరము నిర్వాహకులు కోటగిరి శ్రవణ్ కుమార్ జిల్లా ప్రభాకర్ యాదగిరి మారుతి రావు భక్తులు పూజలో పాల్గొనడం జరిగినది.

# కొండగట్టులో తప్పిపోయిన బాలుడి అప్పగింత





**మల్యాల ,జూన్ 14 ,ప్రజా జ్యోతి:**
మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టులో తప్పిపోయిన బాలుడిని తన తల్లిదండ్రులకు అప్పగించిన జర్నలిస్ట్ అట్ల నగేష్ . కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన దుబ్బాకకు చెందిన కుటుంబం వాహన పూజ వద్ద బాలుడిని (3)కింద దింపి మాట్లాడుతుండగా తప్పిపోయాడు. కూల్ డ్రింక్ షాప్ ఎదుట రోదిస్తూ కనపడిన బాలుడిని భక్తులు ఎవరు పట్టించుకోకపోవడంతో వార్త కవరేజ్ కి వెళ్ళిన రిపోర్టర్ అట్ల నగేష్ బాలుడిని పోలీస్ చెక్పోస్ట్ వర్ధకు తీసుకువెళ్లి మైక్ లో అనౌన్స్మెంట్ చేయించి బాలుడి తల్లిదండ్రులకు అప్పజెప్పాడు. ఆ బాలుడు తల్లిదండ్రులు రిపోర్టర్ నగేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షునిగా వంశీ

**- కమిటీలో రామగిరి సభ్యులకు దక్కిన కీలక స్థానాలు**




**పెద్దపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :**
పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రెస్ క్లబ్ యూనియన్ జిల్లా కమిటీకి ఎన్నికలు శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ఆర్ఆర్ గార్డెన్ లో జరగగా, జిల్లా అధ్యక్షుడు మల్లోజుల వంశీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగ జిల్లా కమిటీలో రామగిరి మండలానికి చెందిన పాత్రికేయులు జిల్లా ఉపాధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా జ్యోతుల ప్రవీణ్, ఈసీ సభ్యునిగా చింతం కిరణ్ కుమార్ లకు చోటు లభించింది.అలాగే కమాన్పూర్ మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు జబ్బరా?న్ – జిల్లా ఉపాధ్యక్షుడిగా, గాదె బాలు, మల్యాల రమేష్ గౌడ్ ఏసీ మెంబర్లుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రముఖ జర్నలిస్టులు హాజరయ్యారు. సీనియర్ పాత్రికేయులు పివి రావు, బండ సాయి శంకర్, బుర్ర తిరుపతి గౌడ్, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, సూత్రం శ్రీధర్, చిలుక సురేష్, పోలు మధుకర్ పాల్గొని నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.

# రహ్మత్ హుస్సేన్ కు శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**కరీంనగర్ బ్యూరో, జూన్ 14, (ప్రజాజ్యోతి):** పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రహ్మత్ హుస్సేన్ కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాంకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా ఉన్న రహ్మత్ హుస్సేన్ కు పిసిసి లో చోటు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని భవిష్యత్తులో ఇంకా పార్టీ కోసం పని చేసిన వారందరికీ పదవులు రావాలని కోరుకుంటున్నానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోఎండితాజ్,శ్రవణ్‌నాయక్,మిరాజ్,సుదర్శన్, కీర్తి కుమార్,ఆమీర్,ఇమ్రాన్,సంతోష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మల్లాపూర్ జూన్ 14,ప్రజాజ్యోతి:**మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాగ మండలానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు అందరూ కలిసి దాతల రూపంలో వసూలు చేశారు. వారికి ఇద్దరు కూతుర్ల పేర్లతో ఇండియన్ పోస్టల్ ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా అకౌంట్ ఓపెన్ చేసి ఒక కూతురికి 75 వేల చొప్పున 150000 పోస్ట్ ఆఫీస్ లో వారి పేర్ల మీద జమ చేసినట్లు తెలిపారు.ఈ మొత్తాన్ని వారు మేజర్ అయ్యేవరకు తీయకూడదు అనే ఉద్దేశంతో వారి పెండ్లి సమయంలో వారికి చేయూతగా ఉంటాయని ఈ విధంగా చేసినట్లు అలాగే పెద్ద కూతురుని ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాభ్యాసానికై ఉచిత విద్యకు తగిన సహాయం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధన రేకుల సంతోష్ యాదవ్, మండల అధ్యక్షుడు సంగ గంగరాజాం, రాజా గంగారం,అంజయ్య, ప్రవీణ్, నర్సయ్య, రాజేందర్,రాజం,మల్లేష్,ప్రసాద్, రాజన్న, అన్ని గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.



## ఖని లో ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేక సదస్సు రేపు



**గోదావరిఖని , జూన్ 14 (ప్రజా జ్యోతి):**
గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఆదివారం ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేకంగా సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఐ (యం యల్ )న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్ తెలిపారు.శనివారం గోదావరిఖని రాంమందిర్ ఏఐఎఫ్టియు కార్యలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,సిపిఐ (యం యల్) రాష్ట్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్,ప్రసాదన్న,సిపిఐ(యం యల్) ఎన్ డి రాష్ట్ర నాయకులు అరెల్లి కృష్ణ,అరుణోదయ ఛైర్మెన్ విమలక్క,రైతుకూలీ సంఘాల రాష్ట్ర నాయకులు వెల్తురు సదానందం,బి.కాంతయ్య,ఎల్.భీమన్న,ఐఎఫ్టియు,ఎఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు టి.రత్నకుమార్,ఎం.రాయమల్లు,డి.లచ్చన్న,పి ఓ డబ్ల్యూ నాయకురాలు రాజమణి,ముఖ్య వక్తలుగా మాదాసు రాంమూర్తి (సీనియర్ జర్నలిస్ట్),మాదన కుమారస్వామి(రాష్ట్ర సహాయ కార్యదర్శి )సీఎల్సీ హాజరుకానున్నట్లు చెప్పారు.ఆపరేషన్ కాగర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న మానవ హననం రాజ్యాంగానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు.ఆదివాసులను పూర్తిగా తుడిచి వేసే చర్య తప్ప మరోటి కాదన్నారు.మధ్యభారతంలో మొహరించిన సాయుధ పోలీస్ బలగాలు,ప్రైవేట్ సైన్యాలు చేస్తున్న అకృత్యాలకు ఆదివాసులు విలవిలా లాడుతున్నారని వాపోయారు.రాజ్యాంగంలోని హక్కులను హరించివేస్తూ సిపిఐ మావోయిస్టుల ఏరివేత పేర పచ్చని అడవుల్లో రక్తపుటేరులు పారించిన ఘనత ప్రధాని మోడీ,కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లకే దక్కుతుందన్నారు.ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేకంగా బుద్దిజీవులు,పీడిత ప్రజలు,పౌర ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాటాలు ఉదృతం చెయ్యాలని, పారిశ్రామిక ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కె.విశ్వనాథ్ పిలుపునిచ్చారు.ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కోశాధికారి జి. రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఎం.రాయమల్లు,టీ.రత్నకుమార్,జిల్లా నాయకులు ముస్కె రామస్వామి,ఐలయ్య పాల్గొన్నారు.

## అది శ్రీను కు మంత్రి పదవి కల్పించాలి



**కొనరావుపేట:జూన్.14(ప్రజాజ్యోతి):**
వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి వర్గం లో చోటు కల్పించాలని వేములవాడ నియోజకవర్గం పటేల్ సంఘం అధ్యక్షులు సారా శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలో గాంధీ భవన్ కు తరలి వెళ్లారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ప్రజల క్షేమం కోసమే పోరాడే వ్యక్తి అని పదవిలో లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల బాగోగులు చూశారని మంత్రివర్గంలో చోటు కల్పించినట్లయితే మరింత సహాయ సహకారాలు అందిస్తాడని అన్నారు ఇందులో జిల్లా ప్రచార కార్యదర్శి బోప్పి బిక్షపతి ఎదురు గట్ల సర్పంచ్ సోమినేని కరుణాకార్ పటేల్ సంఘం మాజీ అధ్యక్షులు వెలిచాలా మల్లేశం ఉపాధ్యక్షులు సోమినేని బాలు మాజీ గౌరవ అధ్యక్షులు బండి అంజయ్య మండల నాయకులు తరలి వెళ్లారు.

# నీట్ 2025 ఫలితాలలో అల్ఫోర్స్ అఖండ విజయం

**-తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ సీట్లు సాధించడం విజయాలకు నిదర్శనం.**

**-ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం.**

**-డా వి నరేందర్ రెడ్డి ఛైర్మెన్ అల్ఫోర్స్ విద్యాసంస్థలు**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 14, (ప్రజాజ్యోతి):**
శనివారం ప్రకటించన నీట్-2025 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారని అల్ఫోర్స్ విద్య సంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాపల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ, మా విద్యార్థులు వి.శశాంక్ రెడ్డి 599 మార్కులు సాధించారు. బి. వర్షిత్ 556 మార్కులు, అదిబాపిర్దోజ్ 553 మార్కులు, జె. మైథిలి 535 మార్కులు, యమ్.డి. అఫ్నాన్ 513 మార్కులు, బి.భువనకృతి 508 మార్కులు, ఏ. సాత్విక 507 మార్కులు. జె. అనూష 500 మార్కులు సాధించారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.వీట్ కోచింగ్లో డాక్టర్స్ 30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ ను అందించిన మూడవ సంవత్సరములో అల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతుంది. 8 మంది విద్యార్థులు 500 అపై మార్కులు సాధించడము విశేషం. సుమారుగా 100 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధిస్తారని చెప్పారు.పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంఠిత దీక్ష, పట్టుదల కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగింది. తక్కువ మంది విద్యార్థులతో అధికముగా సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనం. నీట్ అయిన, ఐఐటి అయిన విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్. ఇంతవరకు ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న ఆల్ఫోర్స్ తల్లితండ్రులు ప్రోత్సహిస్తూ తమ పిల్లలను అల్ఫోర్స్లో చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృత్షతాభినందనలు తెలిపారు.రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి ఎన్.ఐ.టిలలో పీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దుతామి న్నారు . ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను అభినందిస్తూన్నాను. ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# ఏఐటీయూసీ ఆర్జీ-3 బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్‌గా బండారి క్రాంతి కిరణ్

**- 60 మంది యువ కార్మికులకు వాసిరెడ్డి సీతారామయ్య స్వాగతం**





**రామగిరి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ-3 బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం సాయంత్రం సెంటినరీ కాలనీలోని కేవిల్ మహేంద్ర భవన్లో జరిగింది. ఈ సమావేశంలో ఏఎల్పీ మైన్కు చెందిన యువ కార్మిక నేత బండారి క్రాంతి కిరణ్ను బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్గా ఎంపిక చేశారు. బండారి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో 60 మంది యువ కార్మికులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీలో చేరారు. వారిని శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్వయంగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ చేరిక యూనియన్ బలోపేతానికి మూల స్తంభంగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని నాయకులు వ్యక్తం చేశారు.సభకు ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ.రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ వైవి రావు, ఎస్ఆర్పీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సీపీఐ పార్టీ సెక్రటరీ గోవర్ధన్, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డీటీ.రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అన్ని గనుల డిపార్ట్మెంట్ల పిట్ కార్యదర్శులు వెంకటస్వామి, నక్క రమేష్, ఎస్%ఓ% పీసీ విభాగం నుండి రాజేందర్, ట్రెజరర్ వెంకటస్వామి, పిట్ కమిటీ సభ్యులు, యూనియన్ ముఖ్య కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అల్ఫోర్స్ గ్రాడ్ గాలా -25 గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ప్రతి విద్యార్థిని జీవితంలో**

**ఉన్నత ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలి**




**కరీంనగర్ బ్యూరో, జూన్ 14, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ స్థానిక సీతారాం పూర్లోని శనివారం పి.యం. కన్వెన్షన్లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పి.జి. కళాశాల అల్ఫోర్స్ గ్రాడ్గాలా -25 పేరిట గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాతావాహన యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ ప్రొ. యు. ఉమేష్కుమార్గారు విశిష్ఠ అతిథిగా, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సిలర్ ప్రొ. యు.ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని జీవితంలో ఉన్నత ఆశయాలను రూపొందించుకొని దానికి అనుగుణంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల విలువను గూగుల్ సంపూర్ణం చేయదని, ఉపాధ్యాయుల విలువను గుర్తించాలని, పరీక్షలలో చీటింగ్ దేశాన్ని వినాశనం చేసే దిశలో నడిపిస్తుందని, దేశ యువతను పటిష్ఠం చేసేలా యూనివర్సిటీ విద్యను మరింత పటిష్ఠం చేసేలా చర్యలు ప్రతిపాదిస్తున్నట్లు వివరించారు. ముఖ్యఅతిథి డా.వి. నరేందర్రెడ్డి మాట్లాడుతూ ఉన్నతంగా ఎదగడానికి ప్రతి విద్యార్థిని పోస్ట్రాడ్యుయేషన్, రీసెర్చ్ పాటు గవర్నమెంట్ ఉద్యోగ సాధనకు కృషి చేసేలా సెల్ఫ్ కాన్ఫిడెన్సు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తమ కళాశాల చేపడుతున్న కార్యక్రమాలు తమ విద్యార్థినుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా కళాశాలలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థినుల నైపుణ్యాభివృద్ధితో పాటు కాలేజి విద్యార్థినుల ఉద్యోగకల్పన ప్రతి సంవత్సరం 200 మందికి దోహద పడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 2022 నుండి 2024లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థినుల అందరికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఘనంగా జరిగిన వేడుకలకు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్రెడ్డితో పాటు వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్కు యార్రు, డా.వి.నరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందంతో పాటు 500 మంది గ్రాడ్యుయేషన్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## కల్వచర్ల గ్రామానికి త్రాగునీటి పైపు లైన్‌కు రూ.25 లక్షల మంజూరు

**- గ్రామ అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి**

**- మాజీ జడ్పీటీసీ గంట.వెంకటరమణ రెడ్డి కృతజ్ఞతలు**

**రామగిరి, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** కల్వచర్ల గ్రామానికి త్రాగునీటి పైప్ లైన్ నిర్మాణానికి రూ.25 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు చూపుతున్న ప్రత్యేక దృష్టికి మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రధాన సమస్యలలో ఒకటైన రహదారి, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు కు మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఆయన రహదారి అభివృద్ధికి నిధులను మంజూరు చేశారు. గ్రామ ప్రజల సహకారంతో రోడ్ పనులు ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయి. స్థానికులు కాంట్రాక్టర్లకు సహకారం అందిస్తూ నిర్మాణాన్ని సౌకర్యవంతంగా కొనసాగిస్తున్నారనీ తెలిపారు. తాజాగా మంత్రి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష గారు త్రాగునీటి పైప్ లైన్ పనుల కోసం రూ.25 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్, ఉప సర్పంచ్ వేము కనకయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, మేకల మారుతి తదితరులు మంత్రిశ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉదయాస్తమానం సేవలు

**సమాజ సేవే వాసవి క్లబ్ లక్ష్యం**

**వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, సతీష్.**




**జమ్మికుంట, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్(ఉదయాస్తమాన సేవ) కార్యక్రమం స్థానిక గీత మందిర్ లో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షులు అయితా రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణిగుంట రాజు ఆధ్వర్యంలో డాన్ టు డాస్క్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వివిధ సేవలను వాసవి క్లబ్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఉదయాస్తమానం సేవ లో భాగంగా గీతా మందిరం దగ్గర గరుకుస్తంభం ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుకు సన్మానం చేసి హెడ్ లైట్ అందించామని అలాగే చెప్పులు కుట్టే వారికి సన్మానం చేసి గొడుగు వితరణ చేయడం జరిగిందని తెలిపారు. సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా మూడు సిమెంట్ బెంచీలను మూడు చోట్ల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని అందులో ఒకటి బస్టాండ్ లో ఇంకొకటి సంతోష్ మాత గుడి దగ్గర ఆంజనేయ స్వామి (రైల్వే స్టేషన్ దగ్గర)దేవస్థానం వద్ద ఏర్పాటు చేశామని తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సహకారం అందిస్తున్న దాతల సేవలను మర్చిపోలేని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా గెల్ల కృష్ణవేణి ఏల్లంకి లచ్చయ్య ఐపీసీ తంగళ్ళపల్లి రాజ భాస్కర్ ఆర్ సి అయిత రమాదేవి జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాసు అధ్యక్షుడు అయితు రమేష్ ప్రధానకార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు జిల్లా బాధ్యులు రావికంటి మధుబాబు రావి కంటి నీలకంఠం గంప సురేందర్ వ్యాంసాని రమేష్ బాబు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పుల్లయ్య చూపు సజీవం... నేత్రదానంతో ఇద్దరికీ చూపు

**నేత్రదానం చేయండి మరో ఇద్దరికి చూపులు ప్రసాదించండి**




**జమ్మికుంట, జూన్ 14 (ప్రజాజ్యోతి) :** నేత్రదాత ఎలిమిల్ల పుల్లయ్య చూపు సజీవంగా ఉందని ఆయన మరణించిన ఆయన కళ్ళు మరో ఇద్దరికి చూపును ప్రసాదించాలని నేత్రదానంపై అపోహలను వీడి నేత్రదానానికి ముందుకు రావాలని పుల్లయ్య సంస్మరణ సభ లో పలువురు వక్తలు తెలిపారు. శనివారం పుల్లయ్య సంస్కరణ సభను సదాశయ ఫౌండేషన్ సభ్యులతో కలిసి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామపెద్దలు.. జమ్మికుంట నివాసి( రిటైర్డ్ ఎంపీడీవో )నేత్రదానం చేసిన కీ.శే.ఎలిమిల్ల పుల్లయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి ఆధ్వర్యంలో వారి నివాసంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ అవయవ శరీర నేత్ర దానాలపై అవగాహన కల్పించి జ్ఞాపికను కుమారులు ఎలిమిల్ల రాజేంద్ర ప్రసాద్, సంపత్ కుమార్ లకు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులుగా పాల్గొన్న పోలినేని సత్యనారాయణ (మాజీ మార్కెట్ చైర్మన్), పొన్నగంటి మల్లయ్య (మాజీ సర్పంచ్) మాట్లాడుతూ ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్),బచ్చు వీరలింగం,వొల్లాల బాపుశెట్టి, యోగా గురువు మొండయ్య,ముస్త్యాల జగదీశ్వర్, సారంగపాణి,చిటికేశి శివానందయ్య, గోలి సాంబశివుడు ,పి.రాజగోపాల్ పాల్గొన్నారు.

## రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బూంరెడ్డి కి ఘన నివాళి



**కరీంనగర్ బ్యూరో, జూన్ 14, (ప్రజాజ్యోతి):** రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన నివాళి ఇటీవల పరమపదించిన ప్రజా బంధు డాక్టర్ భూంరెడ్డి యొక్క చిత్రపటానికి స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల ముందుగల రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి స్తూపం వద్ద రెడ్డి సంఘాల ఐక్య వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వంచసుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ డాక్టర్ భూంరెడ్డి కరీంనగర్ ఉమ్మడి జిల్లా తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి అందరి మన్ననాలు పొందారని కరీంనగర్ జిల్లా రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి ఫంక్షన్ హాల్ అభివృద్ధి కొరకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండసంధి తిరుపతిరెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కంది శ్రీనివాస్ రెడ్డి, ఆర్ బి వి ఆర్ ఆర్ ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, కాసర్ల మధుకర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, ద్యావ భాస్కర్ రెడ్డి, దారం జగన్నాథరెడ్డి, దాసరి రాంరెడ్డి,కర్ర భాస్కర్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, అట్లా శేఖర్ రెడ్డి, కాంతాల సత్యనారాయణ రెడ్డి, వెన్నం రజిత రెడ్డి, రాజిరెడ్డి, రావుల కిరణ్ రెడ్డి,ఎడమ శేఖర్ రెడ్డి, కూర మల్లారెడ్డి, ఊకంటి మహేందర్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ రెడ్డి, సమ్మిరెడ్డి, మాధవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నోటు బుక్స్ పంపిణీ

**వీణవంక జూన్ 14:(ప్రజాజ్యోతి):**
వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ లో భాగం గా వాసవి డయాగ్నోస్టిక్స్ వారి సహకారం తో వీణవంక శివాలయంలో ఏర్పాటు చేసినఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగం గా కొన్ని రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం రిటైర్డ్ ఆర్మీ జవాను గా పని చేసి పింగిలి మల్లారెడ్డి,ఓరం వెంకటయ్య, సత్కరించారు.చెప్పులు కుట్టు మోచి పని చేసుతున్న వారికి గొడుగులు నందివడం జరిగింది.నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది.సరస్వతి పథకం కింద 200 లాంగ్ నోట్ బుక్స్ ని నిరుపేద విద్యార్థులకి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలు లో దాదాపు 50 మంది షుగర్ పరీక్ష చేయించుకున్నారు అనంతరం ఆలయ పూజారికి ఘనంగా సన్మానించి నిత్య సరుకులు పంపిణీ చేశారు.శివాలయానికి కాసన గొట్టు



రాజశేఖర్ 4 బెంచీలు బహుకరించారు.అందరూ ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఐత స్వాతి,చిట్టి మల్లె హరిబాబు,ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి,అల్లంకి రమేష్ బాబు,కోశాధికారి భూపతి రమ్య ,చంద రవీందర్,రామిడి శ్రీనివాస్, ఆర్ సి అయితే రమాదేవి,జనరల్ సెక్రెటరీ నూక కృష్ణ డైరెక్టర్లు,గంప సురేందర్,గుండె కేదారి, తదితరులు పాల్గొన్నారు.

### “దళిత సేవారత్న” అవార్డును అందుకున్న

# “దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు

**-దుర్గం ప్రమీల- నగేష్ దంపతుల సేవలు గొప్పవి**
**- చేసిన సామాజిక సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప గుర్తింపు -రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**





**గోదావరిఖని,(ప్రజాజ్యోతి), జూన్ 14:**
పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు “దళితసేవా రత్న” అవార్డును - 2025 సంవత్సరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతుల తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ ఎంపిక చేసింది. ఈ మేరకు శనివారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దుర్గం ప్రమీల నగేష్ దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రజాసేవలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో, పేబ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తూ, కరోనా విపత్కర సమయంలో ఎంతోమంది నిరుపేదలకు నిత్యం నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసినందుకు, నిరుపేదలకు విద్యా , వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, రక్తదానం, విద్యాదానం, సేవాదానం, ఉద్యమాలు, పోరాటాలు, ఇతర సేవలతో , పౌర హక్కులు , మానవ హక్కులు అవినీతి-అక్రమాలు దోపిడీ నిర్మూలనకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, ఇటీవల తమ ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందిస్తున్నందుకు . రాష్ట్ర ప్రభుత్వం మంచి గుర్తింపునిచ్చిందన్నారు. అవార్డు గ్రహీతలు దుర్గం ప్రమీల నగేష్ లు మాట్లాడుతూ అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని సమాజసేవకు 24లి7 తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలిపారు. తాము చేసే సేవా కార్యక్రమాలకు వెన్నంటి ఉంటూ సహకరిస్తున్న సమతా సైనిక దళ్ , సమతా ఫౌండేషన్, నేతకాని సంఘం సభ్యులకు, ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన డాక్టర్ లక్ష్మీదేవి నరసయ్యకు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తికి, ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి రూరల్ ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), జూన్ 14 :**
పెద్దపల్లి పట్టణం లోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లేశం ను శనివారం రాఘవాపూర్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి తిరుమల్, కల్వల రామస్వామి లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆనంతరం శాలువాతో ఘనంగా సన్మానించిస్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్, మంథని బాలురు గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ దార మధు, రియల్ ఎస్టేట్ సోల్లు రఘుపతి, కుమ్మరి సాగర్, బొంకూరి సాగర్, కల్వల అమన్ కుమార్ లు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఏసిపికు బెస్ట్ మోటివేటర్ అవార్డు

### గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న ఏసిపి కృష్ణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 14:**
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు రక్తదాతలను ప్రోత్సహించడం, ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిఫారసు మేరకు రాజ్ భవన్ వర్గాలు ఏసీపీ గజ్జి కృష్ణ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రజలకు విశేష సేవలు అందించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణకు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

**కొనరావుపేట:జూన్.14(ప్రజా జ్యోతి):**
తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ కోసం జూన్ 12 నుంచి జూలై 11, 2025 వరకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు మండల విద్యాధికారి మురళినాయక్ తెలిపారు.14 ఏళ్లు నిండినవారు పదవ తరగతికి, 15 ఏళ్లు నిండినవారు ఇంటర్మీడియట్‌కి అర్హులు. ఫెయిలైన వారు లేదా చదవలేకపోయినవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.వివరాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ ధర్మారం లేదా 94915 60739 నంబరులో సంప్రదించవచ్చు.

## మోడీ పాలనలో దేశం సుభిక్షం





**కొనరావుపేట జూన్.14( ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరి పరిపాలన సందర్భంగా వికాసిత్ అమృత్ కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బాపురెడ్డి అనిల్ లక్ష్మీనారాయణ సురేష్ గౌడ్ తిరుపతి సురేష్ రావు రమేష్ మధు పరశురాం నాగరాజు తిరుపతి అఖిల్ జితేందర్ రెడ్డి నరసయ్య మహేష్ శ్రీకాంత్ జలంధర్ వికాస్ శ్రీనివాస్ వెంకటేష్ శంకర్ విజయ్ శ్రీనివాస్ అభి తదితరులు పాల్గొన్నారు.

# పరాయి దేశం ఉపాధి కోసం వెళ్లి విఘాతజీవిగా మారిన యువకుడు

**- ఆత్మీయ మిత్రునికి అంతిమ వీడ్కోలు పలికిన చిన్ననాటి మిత్రులు**

**మల్లాపూర్ జూన్ 14,ప్రజాజ్యోతి:** ఉపాధి కోసం పరాయి దేశానికి వెళ్లిన ఆ యువకుడు అర్ధంతరంగా తనువు చాలించా డు. కారణం ఏంటనేది స్పష్టంగా తెలియనప్పటికీ ఉద్యోగంకోసం వెళ్లిన కుమారుడు అకస్మా త్తుగా మృతిచెందడంతో ఆ తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన నారి తుక్కారాం(32) రెండున్నర సంవత్సరాల క్రితం బ్రతుకు తెరువు కోసం మలేషియాకు వెళ్ళాడు. గత పది రోజుల క్రితం మలేషియాలో అకస్మాత్తు గా గుండెపోటుతో మరణించాడు. శనివారం పార్తివదేహం



స్వగ్రామామైన మల్లాపూర్ చేరుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎదిగిన కొడుకు గల్ఫ్ బాట బట్టి మృత్యువాత పడడంతో కుమారుడి పార్తివదేహాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తమతో కలిసి చదువుకొని ఆడుకొని విఘాధజీవిగా మారిన తుకారం ను చుసిన మిత్రులు అందరూ కలిసి, బందు మిత్ర బృందం విలపించి మిత్రులందరి సహకారంతో కీ. శే. నారీ తుక్కారాం అంత్యక్రియలు ఘనంగా నిర్వహించి వీడ్కోలు పలికారు.

# ఐఐటీలో సీటు సాధించిన పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

**మల్లాపూర్,జూన్ 14,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని కేరళ హై స్కూల్ లో గతంలో విద్యనభ్యసించిన విద్యార్థి గంగిశెట్టి శ్రీకర్ ఇటీవల వెలువడిన జేఈఈ అడ్వాన్స్ లో ఐఐటీ దార్వడ్ లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి గంగిశెట్టి శ్రీకర్ ని కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ పుష్పగుచ్చం అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాలకు,గ్రామానికి, తల్లిదండ్రులకుమంచిపేరుతీసుకురావాలనిఆకాంక్షించారు. ఐఐటీ



లో సీటు సాధించిన శ్రీకర్ ని గ్రామస్తులు అభినందించారు.

# వార్డు లో పలు సమస్యలకై ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ని కలిసి వినతివత్రం అందజేత

**జగిత్యాల్ టౌన్,జూన్ 14, (ప్రజాజ్యోతి):** జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల పట్టణ 12వ వార్డు నాయకులు. జగిత్యాల పట్టణం 12వ వార్డు ఉప్పరిపెట్ లో సీసీ రోడ్డు,విద్యుత్ స్తంభాలు,డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిన్నేని ప్రవీణ్ రావు,అక్రముద్దీన్, రాజేందర్ రంజిత్ ఉన్నారు.



# రాజీమార్గమే.. రాజమార్గం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి.సూర్య చంద్ర కళ**

**- జాతీయ లోక్ అదాలత్ ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలో జాతీయ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలమేరకు శనివారం ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్య చంద్రకళ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాజీమార్గమే రాజా మార్గమని,ఈ జాతీయ లోక్ అదాలత్ లో, కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకొని, ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని తెలిపారు. అలాగే లోక్ అదాలత్ తమ కేసులను రాజీ చేసుకుంటే అప్పీల్ ఉండదని ఇదే అంతిమ తీర్పు అని అన్నారు. ఈ లోక్ అదాలత్ లో మూడు బెంచీలను ఏర్పాటు చేసి 875 పెండింగ్ కేసులను పరిష్కరించారు. ఇందులో ఎంవిఓపి కేసులు (1),కాంపన్సేషన్ రూ. 15 లక్షలు,కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు (228), సివిల్ (2 ),సమ్మరీ ట్రయల్ కేసెస్ (639)రికవరి అమౌంట్ 6,95,800,అలాగే ప్రీ లిటిగేషన్ బ్యాంకు కేసులు (21)బ్యాంకు రికవరీ రూ. 18,32,015 మొత్తం 875కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారసంస్థకార్యదర్శిటి. కన్నయ్యలాల్,ములుగుజిల్లాఅదనపు జూనియర్‌సివిల్‌జడ్జి,జి. జ్యోష్ణ,ఎన్. రవీందర్,డిఎస్పీ(ఎస్. డి. పి)మ



ులుగు,ఇ. కిషోర్ డిఎస్పీ(డిసిఅర్బీ) బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సి. హెచ్. వేణు గోపాలచారి,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రంగోజు బిక్షపతి , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. రుధిర, న్యాయవాదులు , వై. నర్సి రెడ్డి,ఏం. వినయ్ కుమార్, ఏం. వెంకటేశ్వరరావు ,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , కన్నోజు సునీల్ కుమార్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,డి. సుధాకర్, మేకల మానస,బల్ల ప్రతాప్, అర్. రాజకుమార్,ఓ. రాజేందర్,విజయ్ కుమార్ , సిహెచ్. కావ్య,పోలీస్ అధికారులు,కోర్టు కానిస్టేబుల్స్ కోర్ట్ సిబ్బంది వివిధ బ్యాంకు మేనేజర్స్ కాక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 'కస్తూర్బా'లో

# కొత్త రుచులు

**- బాలికల పౌష్టికాహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**- వారానికి రెండుసార్లు చికెన్, ఐదుసార్లు గుడ్లు**

**- అల్లం చాయ్, మిల్లెట్ బిస్కెట్లు**

**- ప్రారంభమైన కొత్త మెనూ**

**- వంట మనుషులకు పూర్తయిన శిక్షణ**

**కరీంనగర్ జూన్ 14:** కస్తూర్బా విద్యాలయాల్లో(కేజీబీవీ) చదివే బాలికలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు కస్తూర్బా విద్యాలయాలను దేశవ్యాప్తంగా కేంద్రం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వీటి నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. అయితే ఇటీవల కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో చదివే బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో బాలికలు పౌష్టికాహారలోపంతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తేలింది. దీంతో ప్రభుత్వం బాలికలకు చదువుతో పాటు పోషకాహారం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు గురుకుల విద్యాలయాల్లో మాదిరిగానే కేజీబీవీల్లో కూడా మెస్ చార్జీలను పెంచి విద్యార్థుల ఆహార మెనూలో మార్పులు చేసింది. గతంలో కస్తూర్బా బాలిక విద్యాలయాల్లో చదివే ఒక్కో విద్యార్థికి మెస్ చార్జీల కింద 1,225 రూపాయలు అందించగా, ఇప్పుడు దీన్ని 1,740రూపాయలకు పెంచారు. అంటే గతంలో కంటే 515 రూపాయలు మెస్ చార్జీలు పెంచారు. పాఠశాలలు ప్రారంభమైన గురువారం నుంచే కొత్త మెనూ అమల్లోకి తీసుకువచ్చింది. దీని ప్రకారం కేజీబీవీ బాలికలు ఈ ఏడాది నుంచి కొత్త వంటలు రుచి చూస్తున్నారు. కొత్త మెనూ ప్రకారం నెలలో రెండుసార్లు మాంసాహారం, వారంలో ఐదుసార్లు గుడ్లు, ప్రతిరోజూ నెయ్యి వడ్డిస్తారు. కొత్త ఆహార మెనూ రూపొందించిన ప్రభుత్వం దీన్ని అమలు చేసే బాధ్యతను విద్యాశాఖకు అప్పగించింది. ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు కొత్త మెనూ అమలు పరుస్తున్నారు. సమర్థవంతంగా అమలు చేయడానికి కొత్త వంటకాల తయారీపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కొత్త వంటకాల తయారీపై తొలుత హైదరాబాద్‌లో 8వ తేదీన కొందరికి శిక్షణ ఇచ్చారు. అక్కడ శిక్షణ పొందిన వారితో జిల్లాలోని మిగితా వారందరికీ ప్రాంతాల వారీగా వంటకాల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాలు మంగళవారం ముగిశాయి.

**మారిన మెనూ..**

ఈ పథకాన్ని అమలు చేసేందుకు స్కూళ్ల ప్రారంభం నుంచే పర్యవేక్షించాలని జిల్లా ఉన్నతాధికారులకు ప్రభుత్వం ఆదేశించింది. మారిన మెనూ పాఠశాలల పునఃప్రారంభమైన గురువారం నుంచే అమల్లోకి వచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రతిరోజు మారే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఉదాహరణకు ఉదయం అల్పాహారం కింద సోమవారం ఉప్మా పెడితే మరుసటి రోజు ఇతర వంటకాల్లో ఏదైనా ఒకదాన్ని వడ్డిస్తారు. ఇలా రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి వివిధ రకాల రుచులతో వంటకాలు అందిస్తారు. కొత్తగా రూపొందించిన ఆహార పట్టిక విద్యాలయాల్లో నోటీసు బోర్డుపై పెట్టి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే బాలికల తల్లిదండ్రులకు కూడా దీనిపై అవగాహన కల్పించనున్నారు. జిల్లాలో మొత్తం 15కస్తూర్బా విద్యాలయాలు ఉన్నాయి. జిల్లాల విభజన తర్వాత కొత్తగా ఏర్పాటైన మండలాల్లోనూ కేజీబీవీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు నాలుగు వేలకు పైగా విద్యార్థులు వివితిధ పాఠశాలల్లో చదువుతున్నారు. ప్రస్తుతం కొత్త విద్యార్థుల ప్రవేశాలు కొనసాగుతున్నందున ప్రవేశాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కస్తూర్బా విద్యాలయాల్లో ప్రతి ఏటా ప్రవేశాల సంఖ్య పెరుగుతూ వస్తుంది.

ఉదయం: ఉప్మా, జీరా రైస్, పులిహోరా, టమాట కిచిడీ, రాగి జావ, సాంబారు. బూస్టు, పూరి, బోండా, వడ, చపాతి, అరటి పండు

మధ్యాహ్నం: టమాట పప్పుతో అన్నం, నెయ్యి, రసం, పెరుగు, ఉడకబెట్టిన గుడ్డు, చికెన్

సాయంత్రం: పకోడి, ఉడకబెట్టిన శనగలు, ఎగ్‌బజ్జీ, బెల్లంపట్టీలు, అల్లం చాయ్, మిల్లెట్ బిస్కెట్లు

రాత్రివేళ: వివిధ రకాల కూరలతో అన్నం, మజ్జిగ, సాంబారు